



19 వ వసంతంలోకి ...


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్


సోమవారం 09 మార్చి 2026 పేజీలు 12



ట్రాక్టర్లకు నింపుతున్న ఇసుక

# 'ఈసీ, మూసీ'లో ఇసుకాసురులు..!

- ఇసుక దందాను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం
- వక్రమార్గంలో రెవెన్యూ, పోలీసు అధికారులు
- అక్రమ ఇసుక రవాణాతో అడుగంటుతున్న భూగర్భ జలాలు
- అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు
- జిల్లాలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- జర్నలిస్టులపై దాడులకు ఎగబడుతున్న అక్రమార్కులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని రెవెన్యూ, పోలీసు అధికారులు

3 లో


ఈసీ వాగు పరివాహక ప్రాంతాల్లో డంపు చేసిన ఇసుక

ఈసీ, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వాగుల్లో ఇసుకను తోడేస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ దందాతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. విచ్చల విడిగా సాగుతున్న ఇసుక దోపిడికి అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు యత్నిస్తున్న పాత్రికేయులపై తరచూ దాడులు జరుగుతోన్నాయి. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 08) :

## పెద్దేముల్ మండలంలో అక్రమ ఇసుక దందా జోరు

- ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతర్
- ఒక్కో ట్రాక్టర్‌కు రూ. 6వేల నుండి రూ. 8వేల వరకు విక్రయాలు
- పట్టుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్‌లకు నామ మాత్రంగా జరిమానాలు
- నాయకుల వత్తిడిలతో వదిలేస్తున్న అధికారులు




7 లో




ఈ రోడ్డుపై ప్రయాణం నరకం మోక్షం ఎన్నడో..!

5 లో

# షురూ హోగయా సీఎంఆర్ ట్రోఫీ

- రాంపల్లి దాయారలో కందాడి శ్రీకాంత్ రెడ్డి సారథ్యంలో క్రికెట్ టోర్నమెంట్...
- చామకూర మల్లారెడ్డి దంపతుల గోల్డెన్ జూబ్లీ పురస్కరించుకుని నిర్వహణ
- ముఖ్యఅతిథిగా హాజరై సందడి చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- కీసర మండల అంత గులాభిమయం చేసిన సిఎంఆర్ ట్రోఫీ నిర్వాహకులు కందాడి శ్రీకాంత్ రెడ్డి
- పెద్దఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులు, క్రీడాకారులు


బ్యాటింగ్ చేస్తున్న కేటీఆర్

**కీసర,మేజర్ న్యూస్,(మార్చి 08):** రాంపల్లి దాయరలో సిఎంఆర్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ షూరువైంది. సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కందాడి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి దంపతుల గోల్డెన్ జూబ్లీ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని తలపెట్టిన టోర్నమెంట్ ఆదివారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విచ్చేసి సందడి చేశారు. కీసర రింగు రోడ్డు నుండి భారీ ర్యాలీగా గులాబీ నేతలు, అభిమానుల మధ్య కేటీఆర్, చామకూర మల్లారెడ్డిలు చేరుకోగా

మిగతా 3లో


బౌలింగ్ చేస్తున్న మల్లారెడ్డి



తూముకుంటలో నిభంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం..

# కీసర సర్కిల్‌లో అక్రమాల రాజ్యం..!

**అధికారుల మౌనం ఎందుకు?**

- తూముకుంట దేవరయాంజల్‌లో అడ్డగోలుగా నిర్మాణాలు
- కథనం రాగానే టీపీవో శ్రీధర్ సెలవు
- డిప్యూటీ కమిషనర్ వసంత పర్యవేక్షణపై అనుమానాలు

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 08)**: ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ కీసర సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ముఖ్యంగా సర్కిల్ లోని శామీర్‌పేట డివిజన్ పరిధిలోని తూముకుంట గ్రామంలోని సర్వే నంబర్లు 156, 157 ప్రాంతాల్లో, అలాగే దేవరయాంజల్ గ్రామంలో అడ్డగోలుగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన కోట్లాది రూపాయల పన్నులు గండిపడుతున్నా, బాధ్యత గల అధికారులు మాత్రం చూస్తూ ఊరుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారుల నుంచి ఎలాంటి చర్యలు కనిపించకపోవడం



కీసర సర్కిల్ కార్యాలయం

మిగతా 3లో

# 14 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు హెచ్‌పీవి వ్యాక్సిన్ తప్పనిసరి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి





రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 08) : గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు అందరికీ హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. ఆదివారం రాజంనగర్ మండలం బుద్వేల్‌లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ నివారణ గర్భాశ క్యాన్సర్ నివారణ కోసం ప్రతి 14 సంవత్సరాల నిండిన అమ్మాయిలు అందరు కూడా ఈ వాక్సిన్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఎన్ని పీహెచ్‌ఎసీలు, ఏరియా ఆసుపత్రుల్లో ఉచితంగా వేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమినైజేషన్ అధికారి డాక్టర్ శివ, హయత్, రాజంనగర్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ పూర్ణిమ గారు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ముఖ్యం

## –మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08)ః సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి కేక్‌కట్ చేశారు. అనంతరం పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సమాజాభివృద్ధిలో మహిళలు పాత్ర ముఖ్యమైనదని, ప్రతి కుటుంబంలో మహిళలు విద్యావంతురాలను చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. మహిళలు చదువుల్లో, ఉద్యోగాల్లో, క్రీడల్లో, రాజకీయాల్లో, వ్యాపారరంగాల్లో ముందుకు వచ్చి ప్రతిభ చూపాలన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మహిళా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# చింతకుంట తండా లో 10 లక్షల రూపాయలతో విఓ బిల్డింగ్ స్లాబ్ పనులకు పూజ

**- సర్పంచ్ దేవి రామ్ చరణ్ - చౌదరి గూడెం మండలంలోనే ప్రథమం - ఆనందం వ్యక్తం చేస్తున్నా మహిళా సంఘాల సభ్యులు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:8): మండల పరిధిలోని చింతకుంట తండా లో ఆదివారం నాడు ఉదయం మహిళా సమాఖ్య బిల్డింగ్ స్లాబ్ పనులకు పూజా నిర్వహించిన సర్పంచ్ దేవి రామ్ చరణ్. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో పాటు, గ్రామపంచాయతీ కార్యదర్శి యాదయ్య లు, సర్పంచ్ దేవి రామ్ చరణ్ పూజా చేశారు. అనంతరం స్లాబ్ పనులు జరుగుతున్నాయి అని ఆమె తెలిపారు. సర్పంచ్ దేవి రామ్ చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల పాటు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా రోజువారీ కార్యక్రమంలో పనులు చేపడుతున్నట్టు సర్పంచ్ దేవి రామ్ చరణ్ తెలిపారు. పరిశుభ్రతకు చేపట్టాల్సిన అంశాలను, జాగ్రత్తలను తీసుకోవాలి అని గ్రామస్థులకు అవగాహన చేశామని సర్పంచ్ దేవి రామ్ చరణ్ తెలిపారు. మా గ్రామపంచాయతీ నీ నియోజకవర్గం లోనే ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని సర్పంచ్ దేవి రామ్ చరణ్ తెలిపారు. మా గ్రామపంచాయతీ కి అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వ సహకారంతో మా తండాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ దేవి రామ్ చరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాదయ్య, పి అర్ ఏ ఈ అసిస్టెంట్ శంకర్, వార్డు సభ్యులు చందర్, బుజ్జి, మాన్య నాయక్, తులసి రామ్ నాయక్, మోహన్ నాయక్, వెంకట్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కొల్కులపలి సర్పంచ్ దంపతులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 08): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఉడుతల భారతమ్మ కుమారుడు శివగౌడ్ వివాహం మౌనికతో ఆదివారం స్థానిక సిద్ధాల దశరథం గార్డెన్‌లో నిర్వహించగా ఆ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు ముఖ్య అతిధులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మండల పరిధిలోని కాట్రగానితాండకు చెందిన బంకట్‌లాల్ కుమార్తె శివాణీ వివాహం శివరాంతో కాట్రగానితాండలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా హాజరై నూతన వధూవరులను ఆ శీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల నాయకులు , పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 08 ) : విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సెంట్రల్ జీఎస్టీ (అపీల్స్) కమీషనర్ సాధు నరసింహా రెడ్డి, సైకాలాజిస్ట్ డాక్టర్ రాజా గున్ రెడ్డి అన్నారు. శనివారం ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్డులోని కేబీ స్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలను అంగరంగవైభావంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ జీఎస్టీ (అపీల్స్) కమీషనర్ సాధు నరసింహా రెడ్డి ముఖ్య అతిధిగా, సైకాలజిస్ట్ డాక్టర్ రాజా గున్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారై కేబీ స్కూల్ చైర్మన్ సీ.ఎన్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. సమగ్ర విద్యతో పాటు శారీరక దారుఢ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో సెల్‌ఫోన్‌లు, టెలివిజన్‌ల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులను చదువుపై దృష్టి పెట్టించడం తల్లిదండ్రుల బాధ్యతగా మారిందని తెలిపారు. విద్యార్థులపై అధిక ఒత్తిడి లేకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాసంస్థలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్య సాధనపై దృష్టి పెట్టినప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా కేబీ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆశ వర్కర్లను సన్మానించిన మాజీ కౌన్సిలర్ కె.ఉషారాణి



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్08 ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నార్సింగి గ్రామంలో అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్ల ను సన్మానించిన మాజీ కౌన్సిలర్ కె.ఉషారాణి. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను కనబరచాలని సూచించారు. మహిళలంటే వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి సైతం రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం



షాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 08) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండల కేంద్రంలో ఆదివారం షాబాద్ గ్రామ సర్పంచ్ గుండాల అశోక్ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు అందరూ ఇంటి వద్ద తడి పొడి చెత్తల కోసం వేరు వేరు చెత్త డబ్బాలు ఏర్పాటుచేసి వేరువేరుగా అందులో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండు రాహుల్, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు మెంబర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కీసర సర్కిల్‌లో అక్రమాల రాజ్యం..!



దేవర యాంజల్ నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్మాణంలో షెడ్డు

**మొదటిపేజీ తరువాయి...**

అనేక అనుమానాలకు తావిస్తోంది. కీసర సర్కిల్ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమాల వెనుక భారీ అంతర్యమే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**కథనం రాగానే సెలవుపై టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్:**

అక్రమ నిర్మాణాలపై వార్త కథనం వెలువడిన మరుసటి రోజే టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ అకస్మాత్తుగా సెలవుపై వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన కీలక అధికారి ఈ సమయంలో సెలవుపై వెళ్లడం వెనుక కారణాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

విచారణకు భయపడి లేదా బాధ్యత నుంచి తప్పించుకోవడానికే ఆయన సెలవు తీసుకున్నారా..? లేక అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై వ్యవహారం బయటపడుతుందనే ఆందోళనతోనే సెలవు పెట్టారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**డిప్యూటీ కమిషనర్ వసంత పర్యవేక్షణపై విమర్శలు:**

కీసర సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ వసంత మౌనం వహించడం కూడా తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలు విస్తరిస్తున్నా, ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆమె పర్యవేక్షణలో లోపం ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారని, కొందరు అధికారులు కుమ్మక్కై వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానిక ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**విచారణకు ప్రజల డిమాండ్:**

కీసర సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ మరియు సంబంధిత పట్టణ ప్రణాళిక ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అకస్మాత్తుగా సెలవుపై వెళ్లిన టీపీవో శ్రీధర్ వ్యవహారంపై, అలాగే డిప్యూటీ కమిషనర్ వసంత పనితీరుపై దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 08):** కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎస్ఐ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ పోలీస్ సిబ్బందికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళా పోలీసుల అంకితభావానికి, ధైర్యసాహసాలకు ప్రశంసలు కురిపించారు. మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ, సమాజంలో శాంతి, భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు, ఇంటి,ఉద్యోగ బాధ్యతలను, సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని. తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు మెహాజాబీన్, మహాదేవి,శ్రీలత,హోం గార్డ్ రామేశ్వరి హెడ్ కానిస్టేబుళు ,, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఈసీ, మూసీ'లో ఇసుకాసురులు..!

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 08):** ఈసీ, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వాగుల్లో ఇసుకను తోడేస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ దందాతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. విచ్చల విడిగా సాగుతున్న ఇసుక దోపిడికి అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు యత్నిస్తున్న పాత్రికేయులపై తరచూ దాడులు జరుగుతోన్నాయి. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. టిప్పర్లు, ట్రాక్టర్లతో ఈసీ, మూసీ వాగుల్లోని ఇసుకను తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వాదాయానికి భారీగా గండి పడుతోంది. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసులు, అధికారులే చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఇసుకదందా జోరుగా సాగుతోంది. టాస్క్ ఫోర్స్ బృందాలతో చర్యలు తీసుకుంటున్నామని అటు పోలీసులు, ఇటు రెవెన్యూ అధికారులు చెబుతున్నా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. వాగుల్లో నీరు ఖాళీ అయి.. ఇసుక పైకి తేలిందంటే చాలు, నిలువునా దోచుకుని సొమ్ముచేసుకునేందుకు అక్రమార్కులు సిద్ధమై పోతున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు, పోలీసులు అండదండలు ఉండటంతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఇసుకను తరలించేందుకు నాలుగైదు టిప్పర్లకు అధికారుల నుంచి అనుమతులు తెచ్చుకుంటున్న కొందరు... ఆ పేరుతో రోజుకు వందల ట్రిప్పులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

**ఒక్కో టిప్పర్‌కు రూ. 12-15వేలు**

ఒక్కో టిప్పరు నాగరగూడ (ఈసీ) వాగు నుంచి పరిసర ప్రాంతాల పరిధిలోని 10 కిలో మీటర్ల దూరం ఉన్న గ్రామాలకు టిప్పర్‌కు 12-15 వేలు వసూలు చేస్తున్నారు. స్థానికంగా అయితే ఒక్క ట్రాక్టర్‌కు 3-4వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇదే పరిస్థితి (మూసీ) పరివాహక ప్రాంతాల్లో కూడా సాగుతోంది. దేవరంపలి, తాళ్లపల్లి, చందనవెల్లి, వెంకటాపూర్, పతేపూర్ తదితర వాగుల నుంచి ఇసుకను తోడేస్తున్నారు. పోలీసులు, అధికారులెవరైనా అడిగితే తెచ్చుకున్న అనుమతులు చూపుతున్నారు.

**ఎక్కడ చూసినా ఇసుక డంపులే..!**

ఈసీ, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇక్కడ చూసినా ఇసుక డంపులే దర్శనమిస్తున్నాయి. ఈసీ వాగులో నుంచి అక్రమంగా తరలిచిన ఇసుకను డంపు



నాగరగూడ వాగులో జేసీబీతో తోడుతున్న ఇసుక

చేస్తున్నారు. డంపు నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుక డంపులను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన సంబంధితశాఖ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**కరువైన నిఘా..**

అనుమతులు పొందిన టిప్పర్ల ద్వారా ఇసుకను ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకే రవాణా చేయాల్సి ఉంది. కానీ ఉదయం 7గంటల నుంచే రవాణా మొదలవుతోంది. ఎన్ని టిప్పర్లు తీసుకెళ్తున్నారు. ఇసుకను ఎక్కడికి చేరవేస్తున్నారన్న దానిపై అధికారుల నిఘా కరవైంది. దీంతో అక్రమార్కులకు అడ్డే లేకుండా పోయింది.

**రాత్రి వేళ లారీల్లో అక్రమ రవాణా..**

ఈ ఇసుక అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారుల, అధికారపార్టీ నాయకుల అండదండలున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాను, వారి ఆగడాలతో జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం అన్ని రహదారులపై పోలీసులు గస్తీ తిరుగుతుండటం, మరో వైపున రెవెన్యూ, మైనింగ్ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక దందా ఎలా కొనసాగుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రజా ప్రతినిధుల మద్దతుతోనే..**

కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు పూర్తి మద్దతు ఇస్తుండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను, ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుకమాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు**

జిల్లాలో ఉన్న ఈసీ, మూసీ నధులు, చెరువుల్లో అధిక అడుగుల లోతు వరకు మట్టిని తవ్వేసి.. ఇసుక తీసేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలూ అడుగంటిపోతున్నాయి. దీనిపై గతంలో, ప్రస్తుతం ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటున్నారు. జిల్లా కలెక్టర్ సకాలంలో స్పందించి ఇసుక తవ్వకాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అక్రమ ఇసుక అమ్మకాల వెనుక ఎవరి హస్తం ఉందనేది క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇసుక అక్రమ అమ్మకాలపై దృష్టి పెట్టాలని పరిశీలకులు సూచిస్తున్నారు.

**ప్రభుత్వం ఎన్నిపాలసీలు తీసుకువస్తున్నా..**

ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వాలు ఎన్ని రకాల పాలసీలు తీసుకువస్తున్నా క్షేత్రస్థాయి అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా నీరుగారుతోంది. సామాన్యులు ఎక్కడైనా చిన్న చిన్న అవసరాల కోసం ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి, ఇబ్బందులు పెట్టే అధికారులు తమ కనుసన్నల్లో ఇసుకను తరలిస్తూ మామూళ్లు ముట్టజెప్పే వారికి మాత్రం సలాం కొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎవరైనా ప్రశ్నించినా, మీడియాపై దాడులకు తెగబడుతున్నారంటే ఇసుక మాఫియా ఆగడాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇటీవల ఈ ఇసుక మాఫియా ఆగడాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇసుక అక్రమ దందాకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎత్తయినా ఉంది. లేకపోతే మాఫియా ఆగడాలు పెరిగి, సామాన్యులపైనా దాడులు చేసే పరిస్థితి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**తరచూ రిపోర్టపై దాడులు.. పట్టించుకోని అధికారులు**

ఈసీ, మూసీ వాగుల్లో ఇసుక తవ్వకాలను నిరోదించేందుకు రిపోర్టర్లు ఎవరైనా ఫోటో, వీడియో తీసేందుకు వెళితే.. ఒక వారిపై దాడులకు పాల్పడుతున్నారు. బైకులు, కార్లతో వెంబడించి పట్టుకుని దాడులు చేస్తున్నారు. పేపర్లో వస్తే.. చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు. శనివారం మద్యాహ్నం షాబాద్ మండలం నాగరగూడ ఈసీ వాగులో ఇసుక తవ్వకాలపై ఫోటోలు, వీడియోలు చిత్రీకరించిన ఓ రిపోర్టపై దాడికి యత్నించారు. ఈ ఘటనపై షాబాద్ తహసీల్దారు అన్వర్, సీఐ కాంతారెడ్డికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటి వరకు అక్రమార్కులపై చర్యలు తీసుకోలేరు. పట్టించుకోవాల్సిన అధికారులే నిమ్మకుండా ఉంటంతో పాత్రికేయులకు రక్షణ లేకుండా పోతుందని జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి.

# షురూ హోగయా సీఎంఆర్ ట్రోఫీ

**మొదటిపేజీ తరువాయి...**

భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. అభిమానుల ఉత్సహం గమనించిన కేటీఆర్ ఓపెన్ జిప్సిపై చేరుకొని అభిమానులతో కలసి క్రికెట్ గ్రౌండ్‌కి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో ఉమ్మడి కీసర మండలంలో ఎప్పుడు లేని కొత్త జోష్ వచ్చినట్లే కనిపించింది.

**పీచ్‌పై ఇద్దరు నేతలు**

బ్యాటుతో గ్రౌండ్‌లోకి దిగిన కేటీఆర్ ను మల్లారెడ్డి చూస్తూ బాల్ ఊపుతూ కేటీఆర్ అన్న నేను బాలుతో నేను రెడీగా ఉన్నాను నీవు ఒక్క షాట్ కొడితే అందరూ ఉర్కాలే అంటూ అక్కడి వారి మోకాల్లో నవ్వులు పూయించారు.

**శభాష్ శ్రీకాంత్‌రెడ్డి..నీలో మంచి నాయకత్వం ఉంది**

రాంపల్లి దాయారలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కి విచ్చేసిన మాజీ మంత్రి కేటీఆర్ నిర్వాహకులు కందాడి శ్రీకాంత్ రెడ్డిని ప్రత్యేకంగా



అభినందించారు. చామకూర మల్లారెడ్డి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని ఇంత పెద్దఎత్తున నిర్వహించడమంటే ఆషామాషీ కాదన్నారు. నీలో మంచి నాయకుడు దాగివున్నాడని గుర్తుచేస్తూ తనకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మెడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పూస వెంకటేష్, కీసర మండల



బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు జలాల్ పురం సుధాకర్ రెడ్డి, సీనియర్ బీఆర్ ఎస్ నాయకులు నాయకపు వెంకటేష్, గుర్రం శ్రీధర్ రెడ్డి,కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి, యువజన బిఆర్ఎస్ అధ్యక్షుడు తటాకం భాను శర్మ, కీసర గ్రామశాఖ బీఆర్ ఎస్ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు గోరంటి ప్రవీణ్, బోగారం గ్రామశాఖ అధ్యక్షుడు నత్తి భూపాల్ పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

–సంస్కృతి స్కూల్‌లో క్రీడాపోటీలు ప్రారంభం






చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08)ః విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సీఐ భూపాల్‌శ్రీధర్, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ దావల్గారి గోపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో న్యూ ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే క్రీడాపోటీలను ఆదివారం సీఐ భూపాల్‌శ్రీధర్, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. శారీర దారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాస్పూర్తితో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్యార్థులు క్రీడాపోటీలల్లో ఈడెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై బ్యాగరి శిరీష, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషాఅనంత్‌రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా, డైరెక్టర్లు మహేందర్‌రెడ్డి, గాలయ్య, రఘునాథ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, నిరంజన్‌బాబు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్మెటలో ఘనంగా మల్లన్న బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08)ః చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెటలో గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న బోనాలు ఆదివారం కన్నులపండువగా నిర్వహించారు. మహిళలు బోనాలను ముస్తాబు చేసి పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువులతో ఊరేగింపు నిర్వహించి మల్లన్న స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ ముంద్రిక పద్మకృష్ణగౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి ఒక వరం : సర్పంచ్ నవీన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి8): గర్భాశయ క్యాన్సర్ నివారించడానికి ఉచిత హెచ్‌పివి వ్యాక్సినేషన్ వరంలాంటిదని సర్పంచ్ మునగాపాటి నవీన్ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు భారత ప్రభుత్వం మహిళల ఆరోగ్యం వారి సంక్షేమం కోసం గర్భాశయ క్యాన్సర్ నివారించడానికి ఉచిత హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సర్పంచ్ మునగపాటి నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ ... భారత ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమం మహిళలకు ఆరోగ్య విషయములో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఒక వరం లాంటిదని , అందువలన గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలు అందరుహెచ్‌పివి తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల,పిహెచ్‌సి సెంటర్ యందు ఈ కార్యక్రమం 3 నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ,కదామోని స్వాతి , వత్తుల శాలిని , కాకీ పరమేష్, దిద్దెల శ్రీశైలం,ఆకులవీరిబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్ రెవెల్లె చంద్రమౌళి, ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్,సిహెచ్‌సి ఇంచార్జ్ సిద్ధిక్, మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

సర్పంచ్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 08): గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యచరణలో 3 వ రోజు మండలంలోని లేమూరులో ఆదివారం ప్రజలకు అవగహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మౌళిక సదుపాయాల కల్పన,ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో, గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇమ్మిడి జంగయ్య, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 50లక్షలు మంజూరు

▶▶ కాంగ్రెస్ గ్రామ అద్యక్షుడు చేతాల సతీష్ ▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి జాపాల కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 08) : మండలంలోని జాపాల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షుడు చేతాల సతీష్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. గ్రామంలో సర్పంచ్‌గా ఓడిపోయినా గ్రామ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తామని, గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని , గ్రామంలో అవసరమైన చోట మౌలిక వసతుల కల్పనల కోసం మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సొప్పరి దశరథ, ఓరుగంటి లింగం గౌడ్, వార్డు సభ్యులు నోముల లింగం, నాయకులు పెరుమండ్ల కుమార్, సింగారం సుమన్, రెడ్డమోని పరమేష్, యాట సుందర్, మంథని పరమేష్, కొమ్ము కుమార్, సింగారం నరేష్, నోముల జంగయ్య, యాట సుధాకర్ మంథని జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం



కందుకూరు,మేజర్‌న్యూస్( మార్చి 08): మండలంలోని కొత్తూరులో భీమ్ సేనా యూత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని యూత్ అధ్యక్షులు కాకర్ల రాజేందర్ అధ్యక్షతన మహిళా ప్రజా ప్రతినిధులు,అధికారులు, వివిధ రంగాలలో సేవలు అందిసున్న మహిళలకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరీ,ఉపసర్పంచ్ రవికుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు రమేష్, శంకర్, రాధిక, స్వప్న, సుజాత,రమాదేవి, యూత్ కమిటీ లకుమల్ల అశోక్, కాకర్త ప్రశాంత్, మండల యాదయ్య,కాకర్ల భూపాల్, పాశం శ్రీనివాస్, లకుమల్ల రవీందర్, కాకర్ల ప్రభాకర్, వేముల మహేష్, మండల ఆనంద్, సాతూరి వినోద్, తదితరులు పాల్గొన్నారు.


# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్



కొందుర్గు, మేజర్‌న్యూస్(మార్చి 08): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రెండో వార్డు, మూడో వార్డులో రోడ్డు వెంబడి పెరిగిన కంప చెట్లను, చెత్తను తొలగింపజేశారు. త్వరలోనే కొత్తగా సీసీ రోడ్లను వేయడం జరుగుతుందని సర్పంచ్ ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వాసూరి, నవీన్‌కుమార్, లింగం, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరిగె నరేందర్, బి రవి, కాలనీ వాసులు జి సద్దేశ్వర్ గౌడ్, రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నాయకుని వివాహ వేడుకల్లో నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 08): ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కందడి శ్రీరాములు వివాహ వేడుకల్లో నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం మండల కేంద్రంలో టంకరి రామ్‌రెడ్డి పంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు సమాన హక్కులను అందించిన యోధుడు అంబేద్కర్

- కీసరలో వైభవంగా 213వ వారం జ్ఞానమాల కార్యక్రమం





**కీసర, మేజర్ న్యూస్,(మార్చి 08):** దేశంలోని ప్రతి ఆడబిడ్డకు సమానమైన హక్కులను రాజ్యాం గం ద్వారా అందించిన యోధుడు భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ అని కీసర మండల అంబెడ్కర్ సంఘ ం అధ్యక్షులు కర్రె గణేష్ పేర్కొ న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కీసర అంబెడ్కర్ జ్ఞానమాల 213వ వారం మహిళల చేత గౌరవప్రదంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల చేత బాబాసాహెబ్ అంబెడ్కర్‌కి జ్ఞానమాల సమర్పింపజేసి ప్రసంగించారు. మానవ జనానికి మూలం మహిళలని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. వంటింటికే పరిమితమైన మహిళలకు రాజ్యాంగం ద్వారా సమానమైన హక్కులను కల్పించి పురుషులతో అన్నిరంగాల్లో వారు రణించేలా కృషిచేసిన యోధుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. దేశానికి మొదటి మహిళను ప్రధానిని చేసిన ఘనత అంబేద్కర్ కె దక్కుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా జ్ఞానమలకు విచ్చేసిన మహిళలకు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అంబెడ్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ, ఉపాధ్యక్షుడు పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శి మంచాల మహేష్, కీసర గ్రామశాఖ తుడుం బాల్ రాజ్, మండల ముఖ్య సలహాదారులు దాయర బాల్ నర్సింహ ,మండల స్వచ్ఛంద సేవకురాలు రాగుల మంగ, 108 వైద్యులు చిత్రం రవి, మహిళ వృద్ధ తల్లులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యం

- సర్పంచ్ నాగరాజ్ యాదవ్



**చౌడాపూర్,మేజర్ న్యూస్( మార్చ్ 08):** చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో 8వ వార్డులో గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజీ పనిని ప్రారంభించడం జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అంచలంచెలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడ్డి మనీషా నవీన్,వార్డు సభ్యులు అనురాధ, కళావతి,మల్లయ్య,చందు,విజయ్ కుమార్,నర్సింలు, కుమార్, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటాం

- బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 08):** పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని బిఆర్ఎస్ నాయకుడు వెంకట్ అన్నారు. మండల పరిధిలోని ఘనపూర్ అనుబంధ గ్రామం గోప్య నాయక్ తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన నేనవత్ లక్ష్మీబాయి క్యాన్సర్ వ్యాధితో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న యువ నాయకుడు వెంకట్ తన అందుబాటులో లేకపోవడంతో తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వడిత్య గణేష్, కాట్రవత్ శంకర్, మార్పుల గణేష్, పోలీస్ చందు, అచ్య నాయక్, మోతే నాయక్, రాజు, పాండు నాయక్, తండవాసులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుపై ప్రయాణం నరకం

## మోక్షం ఎన్నడో..!

- ఎన్నికల ముందు గొప్పలు, హామీలు మరిచిన నాయకులు
- అర్ధాంతరంగా వదిలేసిన రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి : స్థానికుల డిమాండ్

**పూడూర్, మేజర్ న్యూస్,(మార్చి 08):** కంకర రాళ్లపై వాహనాలు నడపడం నరకంగా ఉందని,రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని పలువురు కోరుతున్నారు.వికారాబాద్ జిల్లా పూడూర్ మండల పరిధిలోని కంకల్,చింతలపల్లి, నిజాంపేట్ మేడిపల్లి,తుర్క ఎన్కేపల్లి తదితర గ్రామాల ప్రజలు రోడ్డుపై తేలిన కంకర రాళ్లు దుమ్ముతో ప్రయాణం నరకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులు ఎన్నికల సమయాలలో హామీలు ఇచ్చి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని పల్లె ప్రజలు మండిపడుతున్నారు.రోడ్డు నిర్మాణ పనుల కోసం తవ్వి సుమారుగా 2 సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు నాయకులు ఈ రోడ్డు వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధాంతరంగా వదిలేసిన పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు నాయకులు గ్రామాల్లోకి వస్తే నిలదీస్తామని హెచ్చరించారు.పరిసర ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలు దుమ్ము ధూళితో పంట దిగుబడి తగ్గుతుందని రైతులు గోస వెల్లబోస్తున్నారు.వాహనాలు వెళ్ళేటప్పుడు వస్తున్న దుమ్ము,కంపెనీ నుండి వెలువడే పొగతో శ్వాస కోసం శ్వాస కోస వ్యాధులకు గురవుతున్నట్లు తెలిపారు.రోడ్డు బాగు చేస్తారని ఆశపడితే ఉన్న రోడ్డును తవ్వేశారని నిరాశ చెందుతున్నారు.అధికారులు, నాయకులు స్పందించి వెంటనే ఈ రోడ్డు బాగు చేయండి లేదంటే కనీసం ప్రయాణానికి యోగ్యంగా



మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేదంటే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ధర్నా,ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు.

**నూతన రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి**
**శ్రీనివాస్, నిజాంపేట్ మేడిపల్లి**



అంగడి చిట్టంపల్లి నుండి లాల్ పహాడ్ వరకు నూతన రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని యువ నాయకులు కురుమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.చుట్టుపక్కల నాలుగైదు గ్రామాల ప్రజలు సత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తారని తెలిపారు.విద్యార్థులు సరైన సమయంలో పరీక్షలకు హాజరు కాలేకపోతున్నారని, రైతులు పంటలను పట్టణాలకు తీసుకువెళ్లాలంటే నరకంగా ఉందని తెలిపారు. రోడ్డు వేయడానికి రోడ్డు తవ్వి కంకర రోడ్డు వేసి వదిలేశారని మండిపడ్డారు.దీంతో రోడ్డుపైన తేలిన కంకర వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ రాళ్లు కనిపించక వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారని తెలిపారు. అధికారులు నాయకులు స్పందించి ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరారు.

## గ్రామభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- కుల్కచర్ల సర్పంచ్ వార్వాల అంజిలయ్య



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 08):** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కుల్కచర్ల సర్పంచ్ వార్వాల అంజిలయ్య అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ లో లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొని విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్ పల్లి అంజిలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, వార్డు సభ్యుల ప్రతినిధులు గాదె మహిపాల్ ముదిరాజ్, నీరటి కర్ణయ్య, నారాయణ, పరమేష్, యాదయ్య పాల్గొన్నారు.

## గోర్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 08):** మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజాభివృద్ధికి ముందుండాలని గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అన్నారు. ఘట్ కేసర్ డివిజన్ ఎన్ఎఫ్ సి నగర్ లో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మహిళలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. పురుషోత్తం నాయక్, బి. రాములు నాయక్, డిజి. నాయక్, జి. కిరణ్ నాయక్, బి. నెహ్రు నాయక్, ఎల్. తిరుపతి నాయక్, జి. నరసింహ నాయక్, మహిళలు ఎం. లలిత, డి. అనుజ, బి. సావిత్రి, బి. విజయ, ఆర్. రాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

- మహిళలు మహారాణులు.
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ
- బోడుప్పల్లో 368వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల
- మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు నత్తి మైసయ్య ఘన సన్మానం
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య





**మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 08:** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 368వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ, మాజీ ఎంపీటీసీ నత్తి జంగమ్మ తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులను నత్తి మైసయ్య ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ముఖ్యంగా మహిళలు రాజకీయాలలో ప్రవేశించి ప్రజలకు ఉత్తమ సేవలందించాలని మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, బోడుప్పల్ అరుంధతి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గురుకుల యాకయ్య, చిల్ల అంజయ్య, కొండయ్య మేస్త్రి, జి వెంకటేశ్వర్లు, ఏ రాజేష్, యేసు రాజు, కంచి సతీష్, మహిళలు కమలమ్మ, విజయలక్ష్మి, సుగుణమ్మ, లింగమ్మ, యాకమ్మ, మంగమ్మ,సులోచన,లక్ష్మి ఎంతదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి : సర్పంచ్ ప్రభాకర్







కొందుర్గు, మేజర్‌న్యూస్(మార్చి 08): మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కొందుర్గు సర్పంచ్ చౌడాపూరం ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం లో మహిళా వార్డు సభ్యులను, పారిశుద్ధ్య మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి సురేఖ మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, ఒక ఇంట్లో కొడుకు, కూతురు ఉంటే కొడుకును ప్రవేట్ పాఠశాలకు, కూతురును ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారని, ఇలాంటి వివక్ష చూపకుండా, ఇద్దరిని ఒకే పాఠశాలకు పంపించాలని అప్పుడే వారిలో సమానత్వం అనే భావన ఉంటుందని అన్నారు.మహిళలను వివిధ రంగాల్లో రాణించేందుకు గాను వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం మహిళా సంఘాల ద్వారా మహిళలను చైతన్యం చేసే కార్యక్రమాలు నిర్వహించాలని, కొందుర్గు మండల కేంద్రంలో బెల్టు షాపులను మూయించడం వల్ల మండల కేంద్రానికి చెందిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈ నిర్ణయం గత రెండు, మూడు సంవత్సరాల క్రితం తీసుకుంటే తమ పిల్లలు బతికేవారని, మద్యం అలవాటుతో చనిపోయిన వారి తల్లులు అన్నారని తెలిపారు. మహిళలు రుణాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సి చంద్రశేఖర్, వార్డు సభ్యులు కొమరబండ సునిత, శ్వేత, వాసూరి, శ్రీకాంత్, లింగం, దుర్గని శ్రీను, నవీన్, వివిధ పార్టీల నాయకులు బి నరేందర్, బి రవి, గుండుమళ్ల సిద్దేశ్వర్ గౌడ్, నర్సింలు, సంజీవ్, జంగయ్య, పారిశుద్ధ్య కార్మికులు బైండ్ల సత్యమ్మ, గుడిసె జయమ్మ, మాలకుంట్ల అమృతమ్మ, మతంకాడి లక్ష్మమ్మ, మచ్చ భాగ్యమ్మ, జిలెళ్ల సత్యమ్మ, జిలెళ్ళ జంగమ్మ, చిట్యాల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు



కందుకూరు,మేజర్‌న్యూస్( మార్చి 08): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షులు వెల్లువెత్తున్నాయి. కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభ సభ్యులుగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఏనుగు జంగారెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షులు తెలిపారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08): ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళికలో భాగంగా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో తడి,పొడి చెత్తపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తడి,పొడి చెత్తను వేరువేరుగా చేసి గ్రామపంచాయతీ బండిలో వేయాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే దోమలు, ఈగలు స్వైర్య విహారం చేయడం వల్ల రోగాల భారినపడుతారన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులంతా సహకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు ప్రవీణ్‌గౌడ్, జుట్టు జయమ్మ, కారోబార్ బాలు తదితరులు ఉన్నారు.

# మహిళలే సమాజాభివృద్ధికి మూలస్తంభం : సర్పంచ్ మునగాపాటి నవీన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మార్చి 8): మహిళలే సమాజ అభివృద్ధికి మూల స్తంభమని సర్పంచ్ మునగాపాటి నవీన్ అన్నారు.ఆదివారం మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ నవీన్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళాలను సన్మానించి, మహిళలందరితో కలిసి కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ.. మహిళలు లేనిదే సృష్టి లేదని, ప్రతి మహిళ తన కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేస్తూ తన తమ జీవితాలను, తమ చిన్న చిన్న సంతోషాలను కూడా త్యాగం చేస్తూ తమ కుటుంబం కోసం పాటుపడుతుందని అన్నారు. అందుకే మహిళలు ఇంటికి దీపం ఇల్లాలు నానుడి ఉందని అన్నారు. అందరం మహిళలను గౌరవించి ,కాపాడుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్ ,మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం ,వార్డు సభ్యులు టింగ్లికర్ బేబీ , పొల్కంసునీత,అవులకడి కిష్టమ్మ , స్వర్ణగంటి సంజీవ ,షేక్ అజమ్ , కాడమోని స్వాతి,వత్తుల శాలిని,కాకి పరమేష్,దిద్దెల శ్రీశైలం,ఆకుల వీరబాబు,సున్నం స్వప్న , జటావత్ రుకేష్, రెవెల్లె చంద్రమౌళి, నాయకులు కర్రోళ్ళ చంద్రయ్య, ఖంఅఖి డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,కావలి చంద్రయ్య పంచాయతీ కార్యదర్శి సుజాత గ్రామ పంచాయతీ సిబ్బంది ,మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి నెత్తిమీద గుదిబండలా గ్యాస్ ధరల పెంపు

### సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 08):పశ్చిమాసియాలో దే శాలల్లో యుద్దాన్ని సాకుగా చూపుతూ పెంచిన గ్యాస్ ధరలు పేదవారి నెత్తిమీద గుదిబండలా మారాయని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్దాన్ని సాకుగా చూపుతూ వంట గ్యాస్ 60 రూపాయలు, కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలను పెంచడం వ్యతిరేకించారు.ప్రధాని మోడి అమెరికాకు మోకరిల్లి రష్యా వద్ద చౌకగా ఆయిల్‌ను కొనకుండా భారతదేశం ఎక్కువ ధరకు ఇజ్రాయిల్,అమెరికా వద్ద కొనుగోలు చేయడం ఏమటని ప్రశ్నించారు. గ్యాస్ ధరల పెంపు పేద,మధ్యతగరతి కుటుంబాలపై భారం పడుతుందని పేర్కొన్నారు.పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల పార్టీ కమిటీ సభ్యులు బుడ్డీరపు శ్రీనివాస్, అంకగల్ల కుమార్, రాయికంటి శేఖర్, అంజయ్య, పూల యాదమ్మ,తెలుగు యాదమ్మ,అలివేలు, రాములు, పద్మ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు సహకారం అందిస్తాం

### -కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08): పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు తమవంతు సహకారం ఉంటుందని చేవెళ్ల మాజీ సర్పంచ్, చేవెళ్ల మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ 15వ వార్డు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వడ్డే సుజాత కూతురు వివాహానికి రూ.25వేలు చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డితో కలిసి మహిళా దినోత్సవం సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజాఆగిరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు తమ సహకారం ఉంటుందన్నారు. వార్డు ప్రజలకు ఏ అవసరాలు వచ్చిన తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి మనీషాఅనంత్‌రెడ్డి, సోలిపురం సుచితబల్వంత్‌రెడ్డి, బక్కారెడ్డి మాధవియాదిరెడ్డి, దప్పు సువర్ణచందు, కుర్వ మంగమ్మమల్లేష్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు అత్తెల్లి నరేందర్‌రెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి8): అంతర్జాతీయ మహిళ దినోత్సవ పురస్కరించుకోని ఆదివారం మహేశ్వరం గ్రామ పంచాయితి కార్యాలయంలో కంటేస్టెడ్ వార్డు సభ్యులు ఆవులకాడి శీరిష్‌మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలలకు చీరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి సుజాత,మాజీ ఎంపీటీసీ ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సోతర్ల సుదర్శన్ యాదవ్ శేఖర్,శంకర్,అంజయ్య మహిళలు,గ్రామ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో అక్రమ ఇసుక దందా జోరు

▸▸ ఉన్నతాధికారుల ఆదేశాలు బేకాతర్ ▸▸ ఒక్కో ట్రాక్టర్‌కు రూ.6వేల నుండి రూ.8వేల వరకు విక్రయాలు ▸▸ పట్టుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్‌లకు నామ మాత్రంగా జరిమానాలు ▸▸ నాయకుల వత్తిడిలతో వదిలేస్తున్న అధికారులు



పెద్దేముల్ మండలంలో పిబ్రవరి మాసంలో పట్టుకున్న మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -08):** జిల్లా ఉన్నతాధికారులు అక్రమ ఇసుకను అరికట్టాలని పదే పదే చెబుతున్న పెద్దేముల్ మండలంలో అక్రమ ఇసుక దందా ఆగడం లేదు. ఆదివారం, రెండవ శనివారం వచ్చిదంటే అక్రమ ఇసుక వ్యాపారస్థులకు పండుగే, పండుగ. ప్రతి నిత్యం సాయంత్రం మబ్బు పడిదంటే అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు రోడ్లపై బహిరంగంగా వెళుతున్నాయి. పోలీస్, మైన్స్, రెవెన్యూ అధికారులు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. పత్రికల్లో వచ్చిన సమయంలో పోలీసులు, మైన్స్ అధికారులు నామ మాత్రంగా తనికీలు చేయడం పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌లకు నామ మాత్రంగా జరిమానాలు వేసి వదులేయడంతో మాములే. దీంతో అక్రమ ఇసుక వ్యాపారం ఆగడం లేదు.అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకోని పోలీసులు రెవెన్యూ అధికారులకు అప్పగించడంతో వారు నామ మాత్రంగా జరిమానాలు వేసి వదిలేస్తున్నారు. మొదటి సారి అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకుంటే రూ.5వేలు, రెండవ సారి పట్టుకుంటే రూ.10వేల, మూడవ సారి అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకుంటే వహణంను సీజ్ చేయడం జరుగుతుందని రెవెన్యూ, మైన్స్, పోలీస్ అధికారులు చెప్పడం తప్ప ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమ ఇసుక వ్యాపారస్థులతో మండల అధికారులకు సంబందాలు ఉన్నందుకే మండలంలో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగ సాటుతుందని రుక్మాపూర్, రెగోండి, మంబాపూర్, పెద్దేముల్, మన్‌సాన్‌పల్లి, కొండాపూర్‌తో పాటు పలు గ్రామల ప్రజలు అంటున్నారు .పిబ్రవరి మాసంలో పోలీసులు పెద్దేముల్ మండల మంబాపూర్ సమీపంలో మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకోని, వాటిని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. వారు నామ మాత్రంగా రూ.5వేలు జరిమాన వేసి 24 గంటల్లో అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను వదులడంతో మళ్లీ అక్రమ ఇసుక వ్యాపారస్థులు అక్రమ ఇసుక దందాను ఆపడం లేదు. దీంతో పెద్దేముల్ మండలంలో ఇసుక దోపిడి మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.ప్రతి రోజు పదుల సంఖ్యలో ఆక్రమ ఇసుక ట్రాక్టర్‌లను తరలిస్తున్నారు.ప్రభుత ం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా వాగుల నుండి ఇసుకను తరలిస్తు ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నారు. రాత్రి వేళల్లో అక్రమ ఇసుక వ్యాపారంతో కంటికి కునుకు లేకుండా పోతుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.ఇసుక దశారులు మంబాపూర్‌ను అడ్డగా మార్చుకోని తాండూరు మండల బోంకురు, పెద్దేముల్ మండల మన్‌సాన్‌పల్లి, రుక్మాపూర్ వాగుల నుండి అక్రమ ఇసుకను తరలిస్తున్నారు.ఓ ట్రాక్టర్ ఇసుకను రూ.6వేల నుండి రూ.8 వేల వరకు విక్రయాలు చేస్తున్నారు. ప్రతి నిత్యం రెండు ట్రాక్టర్‌ల ఇసుకను విక్రయాలు చేస్తే రోజుకు ఖర్చు పోను రూ.10వేల వరకు మిగులుతున్నట్లు తెలస్తుంది. పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకుంటే రూ.5వేలు జరిమాన కట్టి తీసుకరావచ్చని అంటున్నారు.ఇసుకను ఇష్టారాజ్యంగా భూమిలో నుండి తరలించడంతో భూగర్భజలాలు అడుగంటే అస్కారం ఉందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.వాగుల నుండి ఇసుక తరలించడానికి నియమ నిబందనలు ఉన్నా వాటిన దళారులు భేఖాతర్ చేస్తున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి.ప్రస్తుతం పెద్దేముల్ మండలంలో ఇందిరమ్మ గృహాలు, డ్వాక్ర భవనాల పనులకు అధికారులు ఇసుక అనుమతులు ఇవ్వడం లేదు. కాని పెద్దేముల్ మండలంలో మాత్రం అక్రమ ఇసుక వ్యాపారం జోరుగ సాగుతుంది.ఇప్పటికైన పోలీస్, రెవెన్యూ, మైన్స్ అధికారులు స్పందించి అక్రమ ఇసుకను అరికట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

▸▸ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్




**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 8):** గర్భాశయ క్యాన్సర్ నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఆడబిడ్డలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తుందన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రవీందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్‌నాయక్, వైద్యులు సాకేత్, కౌన్సిలర్‌లు సుష్మ దామోదర్, రాజశేఖర్, సనా ఆఫ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహాది వేడుకలో మున్సిపల్ చైర్మన్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 8):** కొడంగల్ మండలంలోని భవనమ్మ తండాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీత్యానాయక్ కుమారుడి వివాహాది వేడుకలో మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక నైపుణ్యాలే ఉపాధికి దారి

▸▸ పిన్సిపాల్ పి. శంకరయ్య

▸▸ ఆల్వాల్ ఐటీఐలో షార్ట్‌టర్మ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 08):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ ఏ.టి.సి/ఐ.టి.ఐ ఆల్వాల్‌లో 99-డే యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పలు షార్ట్‌టర్మ్ టెక్నికల్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ పి. శంకరయ్య ఒక ప్రకటన లో ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎన్సీ లేథ్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, సీఎన్సీ మిల్లింగ్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్‌పై అవగాహన కోర్సు, జూనియర్ రోబోట్ ఆపరేటర్ - ప్రోగ్రామర్ (ఆర్క్ వెల్డింగ్), ఈవీ పై బేసిక్ కోర్సు, క్యాడ్ 2డి మరియు 3డి ఫీచర్స్ ఉపయోగించి జూనియర్ ప్రొడక్ట్ డిజైనర్ వంటి కోర్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్వల్పకాలిక శిక్షణ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని సంపాదించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులకు పదవ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ ఆల్వాల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, అలాగే 8985415042, 9704171537 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య కోరారు. ఈ కోర్సులకు మార్చి 2, 2026 నుండి జూన్ 7, 2026 వరకు ఏడు బ్యాచ్‌లలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

## యువత క్రీడల వైపు అడుగులు వేయాలి: చిన్నోళ్ల ప్రేమ్ సాగర్

▸▸ నూతనకల్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన పీవీ క్రికెట్ టోర్నమెంట్







**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 08):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన పీవీ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నీలో మొత్తం ఏడు జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ మరియు బ్రేవ్ హార్ట్స్ జట్లు తలపడగా, అభి కెప్టెన్సీలో బ్రేవ్ హార్ట్స్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అభి 78 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసుకుని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. టోర్నీ మొత్తం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నవీన్ కుమార్‌కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు లభించింది. టోర్నీ విజేత జట్టుకు రూ.18 వేల చెక్కు, రన్నరప్ జట్టుకు రూ.12 వేల చెక్కు అందజేశారు. ఈ టోర్నీకి స్పాన్సర్‌గా వ్యవహరించిన చిన్నోళ్ల ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ,.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. ప్రస్తుతం యువత మొబైల్ ఫోన్ల వినియోగంతో పక్కవారితో మాట్లాడలేని పరిస్థితికి చేరుకున్నారని, అలాంటి పరిస్థితుల నుంచి యువతను బయటకు తీసుకుని క్రీడల వైపు మళ్లించడం, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.విజేత జట్టు కెప్టెన్ అభి మాట్లాడుతూ గ్రామంలోని యువత ప్రతిభను వెలికితీయడానికి టోర్నీని స్పాన్సర్ చేసిన చిన్నోళ్ల ప్రేమ్ సాగర్, విజయ్‌ల చొరవను అభినందించారు.

## ముడిసరుకుల కొనుగోలుకు కోటేషన్లు ఆహ్వానం

▸▸ ఆల్వాల్ ఐటీఐ ప్రిన్సిపాల్ శంకరయ్య




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి08):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆల్వాల్‌లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో వివిధ ట్రేడ్లకు అవసరమైన ముడి సరుకుల కొనుగోలుకు కోటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శంకరయ్య తెలిపారు. మొత్తం రూ.10,51,200 వ్యయంతో అవసరమైన రా మెటీరియల్స్ కొనుగోలు చేయనున్నట్లు ఒక ప్రకటనలో ఆయన ఆదివారం వెల్లడించారు. అర్హత కలిగిన ఫర్మ్స్, సరఫరాదారులు తమ కోటేషన్లను సమర్పించాలని సూచించారు. ఆసక్తి ఉన్న సరఫరాదారులు తమ కోటేషన్లను సీల్ చేసిన కవర్లలో ఐటీఐ ఆల్వాల్ కార్యాలయానికి సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత మెటీరియల్ పూర్తి జాబితా, రేట్ల వివరాలు ప్రిన్సిపాల్ కార్యాలయంలో లభ్యమవుతాయని పేర్కొన్నారు. నాణ్యమైన మెటీరియల్స్ మాత్రమే అంగీకరించబడతాయని స్పష్టం చేశారు. ఈ టెండర్ ప్రక్రియలో భాగంగా ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్ అండ్ ఎలక్ట్రికల్, డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, మెకానిక్ డీజిల్ ట్రేడ్లకు సంబంధించిన మెటీరియల్స్ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. టెండర్ షెడ్యూల్ మార్చి 10 నుంచి 16 వరకు ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జారీ చేయబడుతుందని వెల్లడించారు. సమయ పరిమితి కారణంగా రెండో శనివారం, ఆదివారం రోజుల్లో కూడా షెడ్యూల్ జారీ చేస్తారని తెలిపారు. నింపిన టెండర్ ఫారమ్‌లను మార్చి 17న ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. టెండర్లను మార్చి 18న ఉదయం 11 గంటలకు తెరిచి పర్చేస్ కమిటీ సమావేశంలో రేట్లు ఖరారు చేయనున్నట్లు ప్రిన్సిపాల్ శంకరయ్య తెలిపారు. వివరాలకు ప్రిన్సిపాల్ 9059685237, ట్రైనింగ్ ఆఫీసర్ 8985415042 నంబర్లను సంప్రదించాలని సూచించారు.



## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సమర్ధవంతంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 08) :
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల పాటు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలలో అమలు చేయాలని, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న పైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్,సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తిచేయాలని సూచించారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక అమలులో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని, అదిశగా పని చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పెండింగ్‌ఫైళ్ళ క్లియరెన్స్ చేపట్టాలని, ఏ కార్యాలయంలో కూడా ఎటువంటి ఫైల్ పెండింగ్ ఉండకూడదని, కలెక్టరేట్, తహసిల్దార్ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్ నిర్వహించాలని, జిల్లాలో ఎక్కడ ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా 99 రోజులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఉగాది పండుగ రోజున ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులను చూసి జిల్లాలో చాలా బాగా అమలు చేశారన్న పేరు వచ్చే విధంగా మనందరం పని చేయాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, డిఆర్‌వో సంగీత, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలి

### చేవెళ్ల ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్





రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మార్చి 08) : : క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో హెచ్‌పీవి వ్యాక్సిన్‌ను ప్రారంభించారు. బాలికలకు హెచ్ పీవీ వ్యాక్సిన్ అందజేసి, వ్యాక్సినేషన్ ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్ పీవీ వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాలు పూర్తిచేసి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం మహిళల్లో బ్రెస్ట్‌క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. ప్రభుత్వం అందజేసిన ఈ వ్యాక్సిన రూ.4 వేలు ఉంటుందని, ఫ్రైవేట్ ఆసుపత్రుల్లో రూ. 10 వేలకుపైగా ఉంటుందని చెప్పారు. అర్హులైన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాలక్రిష్ణ, డాక్టర్ వేదశ్రీ, డాక్టర్రవళిక, డాక్టర్ అసిఫియోద్దీన్, డాకట్ర్ శివరామక్రిష్ణ, డాక్టర్ అనూష, డాక్టర్ సౌమ్య, స్టాప్ నర్సులు, ఎఎన్ఎమలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మహిళలకు సంక్షేమ పథకాలు ఏవి



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 8): ప్రపంచం అంతా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా మణికొండలో మాత్రం మహిళలకు ఏలాంటి భద్రతలు లేవని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా మణికొండ కౌన్సిల్‌లో కనీసం మహిళల కోరకు షి టాయిలెట్స్ కట్టాలని ఆలోచన కూడా అధికారులకు రాలేదని, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాలని చిత్త శుద్ది లేని ప్రజా ప్రతినిధులు నిద్రావస్థలో ఉన్నారని అన్నారు. స్వతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినను మహిళలకు సరైన గౌరవం, ఆరోగ్య భద్రతా దృష్ట్యా ఆలోచించని అధికారులు లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయిన తరుణంలో అధికారుల ఏలుబడిలో పరిపాలన కొనసాగుతున్న దృష్ట్యా సైబ రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మానవతా దృక్పదంతో ఆలోచించి నిర్ణయం తీసుకొవాలని అన్నారు. కనీసం మణికొండ ప్రాంతంలో షీ టాయిలెట్స్ ఏర్పాటుచేయాలని కౌన్సిల్ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌నాథ్‌రెడ్డి, అందెలక్ష్మణ్‌రావు, సుమనళిని, బొడ్డు శ్రీధర్, దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్

### ప్రారంభించిన డిఎం ఎచ్‌ఓ స్వర్ణకుమారి



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 8): ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వికారాబాద్ నందు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి ప్రారంభించారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నేడు ప్రారంభించారు. ఎచ్‌పివి వ్యాక్సినేషన్ 14 సంవత్సరాల వయసు దాటి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా డిఎం ఎచ్‌ఓ స్వర్ణకుమారి మాట్లాడుతూ... జిల్లా పరిధిలో వున్న అర్హతగల 10610 మంది బాలికలకు వ్యాక్సినేషన్ చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం 30 రోజులపాటు జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రులు వికారాబాద్,తాండూరు మరియు కొడంగల్, పరిగి, మర్పల్లి, బషీరాబాద్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. బాలికలకు ఈ వ్యాక్సినేషన్ చేయించడం వల్ల గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. నేడు జిల్లా వ్యాప్తంగా 52 మంది బాలికలకు ఎచ్‌పివి వ్యాక్సినేషన్ వేశారు. జిల్లా పరిధిలోని 14 ,15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ వ్యాక్సినేషన్ చేయించి సర్వైకల్ క్యాన్సర్ రాకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు బాధ్యతగా అర్హత గల వారి పిల్లలకు తప్పక వ్యాక్సినేషన్ చేయించే విధంగా బాధ్యత వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో ఆపై డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ సౌమ్య , ఫార్మసిస్ట్ విజయ మరియు రామయ్య గూడా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు భారీ ఉద్యోగావకాశాలు

★ మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో మార్చి 10న జాబ్ మేళా: జిల్లా ఉపాధి కల్పనాధికారి యం.రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 08): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక తెలిపారు. ప్రముఖ క్యాప్టన్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థలో వివిధ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆమె ఒక ప్రకటలో ఆదివారం వెల్లడించారు. ఈ నెల మార్చి 10 (మంగళవారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మెద్చల్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల (సెషన్స్ కోర్టు పక్కన, ప్లాట్ నం.12–188)లో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సంస్థలో లైన్ ఆపరేటర్లు, మెషిన్ ఆపరేటర్లు, మెకానికల్ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు, హెల్పర్లు, పికర్స్ – ప్యాకర్స్ వంటి పోస్టులకు సుమారు 10 వేలకుపైగా ఖాళీలు ఉన్నట్లు సంస్థ వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000 నుంచి రూ.33,000 వరకు వేతనం అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు ఖిఖిఅ, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా మరియు ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఒకే రౌండ్ ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులు వెంటనే ఉద్యోగంలో చేరేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ మరియు బెంగళూరు ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. రోజుకు 8 గంటల షిఫ్ట్ విధానం ఉండగా, వారానికి ఒక రోజు సెలవు ఇవ్వబడుతుందని వివరించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాధిక సూచించారు. మరిన్ని వివరాలకు 9959831576, 9100096980, 9101512512, 7306094222 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# రోడ్ల పైకి వచ్చి వ్యాపారాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు

### నిబంధనలు పాటించాలి : మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి





తాండూరు మేజర్ న్యూస్:(మార్చి 08) తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల కొందరు వ్యాపారస్థులు రోడ్ల పైకి వచ్చి వ్యాపారాలు చేయడంతో ప్రజల రకపోకలకు ఇబ్బందులు వస్తున్నాయి అని,ఇలాంటి పద్ధతులకు స్వప్తి పలకాలి అని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నీరజ బాల్ రెడ్డి పేర్కొన్నారు. కొందరు అడ్డ దిడ్డంగా రోడ్ల పైకి వచ్చి వ్యాపారాలు చేయడంతో తరచుగా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి అని ఆమె అన్నారు. తాండూరు పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ముందు కొనసాగుతున్న కూరగాయల వ్యాపారుల దగ్గరకు ఆమె ఆదివారం నాడు వెళ్లి వారితో మాట్లాడారు. తాండూరులో ఈ మార్గం ప్రధాన మార్గం అని,ఇక్కడనే పెద్ద ప్రభుత్వఅస్పత్రి ఉండడంతో నిత్యం పెద్ద సంఖ్యలో లో ప్రజలు వస్తుంటారు అని,అలాగే అంబులెన్సులు కూడా వచ్చినప్పుడు దారి లేక ఇబ్బందులు కలుగుతున్నాయి అని ఆమె గుర్తు చేశారు. ప్రజల సౌకర్యార్థం రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేయవద్దు అని. ఎవరైనా నిబంధనలను పాటించకాపోతే చర్యలు తప్పావు అని చైర్ పర్సన్ నీరజ హెచ్చరించారు. అలాగే తాండూరు మున్సిపల్ లో ఆస్థి పన్ను చెల్లింపులవిషయంలో మొండికేస్తున్న బకాయి దారులకు రెడ్ నోటీస్ లు జారీ చేయడానికి మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. వంద శాతం ఆస్థి పన్ను వసూళ్లు చేయాలనే లక్ష్యంతో అధికారులు టార్గెట్ పెట్టుకున్నారు. ఈ మేరకు ఆదివారం నాడు ఒక్కరికి రెడ్ నోటిస్ ఇచ్చారు గడువు దాటిన బకాయి లు చెల్లించకపోతే మున్సిపల్ యాక్ట్ 2019ప్రకారం ఆస్తులు జాప్తి చేయడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ కార్యాలయం మేనేజర్ నరేందర్ రెడ్డి,ఆర్ ఐ రాములు, వార్డు అధికారులు అనిల్ కుమార్, స్నేహలత రెడ్డి, తేజశ్విని,తదితరులు ఉన్నారు.

# మహిళల సమస్యల పరిష్కారానికి 'మై వాయిస్' నినాదం

- మహిళా శక్తి మై వాయిస్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- 'మీ సమస్యా – మా పరిష్కారం' కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్ధన్ రెడ్డి


మహిళలని సన్మానిస్తున్న జనార్దన్ రెడ్డి


కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ


'మీ సమస్యా మా పరిష్కారం' కార్యక్రమంని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

**శామిర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 08):** మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శామిర్‌పేట్ డివిజన్ పరిధిలోని హకీంపేట్ గ్రామంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని మహిళాశక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. హైమా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళామణులను మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మహిళల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు ప్రతీకగా నిలుస్తుందని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఆయన అన్నారు. అలాగే మహిళాశక్తి మై వాయిస్ సంఘం చేపట్టిన "మీ సమస్యా ? మా పరిష్కారం" కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం పేద, మధ్యతరగతి, బడుగు వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**మహిళామణులకు సన్మానం:**

కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన జి. హేమలత (జీసీడీఓ), హకీంపేట్ బస్తీ దవాఖానకు చెందిన డా. జోహనా, ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ బి. అనితతో పాటు జీహెచ్ఎంసీ కార్మికులను సన్మానించారు.


**'మీ సమస్యా మా పరిష్కారం' కార్యక్రమం ప్రారంభం:**

ఈ సందర్భంగా మహిళాశక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో "మీ సమస్యా మా పరిష్కారం" అనే కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా గ్రామ స్థాయిలోకి వెళ్లి పేద, మధ్యతరగతి, బడుగు వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళాశక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్. హైమా రెడ్డి మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం మహిళా శక్తి మై వాయిస్ సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, సమాజంలో తమ హక్కులను సాధించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించిన "మీ సమస్యా మా పరిష్కారం" కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో పేద, మధ్యతరగతి, బడుగు వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళాశక్తి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. భద్రమ్మ, జి. హేమలత (జీసీడీఓ), బి. అనిత (పోలీస్ కానిస్టేబుల్), డా. జోహనా, మేడ్చల్ జిల్లా మత్స్యకారుల సంఘం డైరెక్టర్ రాము, యువ నాయకులు ఆశిష్, ప్రశాంత్, జీహెచ్ఎంసీ కార్మికులు, గ్రామ మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం:డా. జగదీష్ రెడ్డి

- మెడినోవా హాస్పిటల్‌లో ప్రత్యేక కార్డియాలజీ క్యాంపు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 08):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ పట్టణంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహిళల కోసం ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించబడుతున్న నేపథ్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ హెల్త్ క్యాంపు మార్చి 9, 2026 నుండి మార్చి 15, 2026 వరకు వారం రోజుల పాటు కొనసాగనుంది. ఈ క్యాంపులో మహిళలకు ఉచితంగా వైద్యుల సలహాలు, సూచనలు అందించనున్నారు. వైద్యుల పరీక్షల అనంతరం అవసరమైన వారికి 2డీ ఎకో, ఈసీజీ పరీక్షలను 50 శాతం తగ్గింపు ధరలతో అందించనున్నట్లు తెలిపారు. తదుపరి పూర్తి స్థాయి చికిత్స అవసరమైన మహిళలకు ప్రత్యేక రాయితీలతో వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెడినోవా హాస్పిటల్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డా. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్లలో, కార్యాలయాల్లో బాధ్యతలతో మహిళలు తమ ఆరోగ్యాన్ని తరచుగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఈ క్యాంపును సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలకు గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు మేడ్చల్‌లోని మెడినోవా హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్డియాలజీ క్యాంపుకు సంబంధించిన మరింత సమాచారం కోసం మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ ను 8371020202, 8371030303 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## దొంగ ఎంకేపల్లి అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ సర్పంచ్ డా కొప్పుల వెంకట్ శ్రీయా రెడ్డి.





**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 08):** దొంగ ఎంకేపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ డాకొప్పుల వెంకట్ శ్రీయా రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారు గ్రామ సమాజానికి నిశ్శబ్ద స్తంభాలుగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మహిళలు ముందుకు వస్తే కుటుంబం మాత్రమే కాదు గ్రామం మొత్తం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని డా. శ్రీయా రెడ్డి పేర్కొన్నారు. గ్రామ మహిళల కృషి, ధైర్యం, సేవాభావాన్ని గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి విశేష సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులను సన్మానించారు. రేషన్ షాప్ డీలర్ శోభారాణి, స్వయం సహాయక సంఘం సభ అధ్యక్షురాలు మాధవీలత, ఆంగన్‌వాడీ టీచర్ విజయ, ఏ ఎన్ యం అనిల, బుక్ కీపర్ ఆంటియా గార్లను వారి అంకితభావం, కృషిగ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి శాలువా, సన్మాన పత్రాలతో సత్కరించారు. అదేవిధంగా గ్రామంలోని అత్యంత వయోవృద్ధురాలు శివమ్మ ని ఆమె వయస్సు, అనుభవం, జ్ఞానం గ్రామానికి ఇచ్చిన మార్గదర్శకత్వాన్ని గౌరవిస్తూ ప్రత్యేకంగా సత్కరించారు. గ్రామ మహిళల శక్తి, ఆత్మవిశ్వాసం మరియు సమాజ నిర్మాణంలో వారి పాత్రను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. గ్రామంలోని అనేక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మల్లారపు కుటుంబంలో ఘనంగా మహేశ్వరి-క్రాంతి కుమార్ గౌడ్ వివాహం

- ప్రముఖుల ఆశీస్సులతో వైభవంగా జరిగిన శుభవివాహ వేడుక








**కీసర, మేజర్ న్యూస్(మార్చి,08):** శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఫౌండర్ ఒ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ సోదరుడు మల్లారపు శ్రీహరి -- మంజుల దంపతుల కుమార్తె మహేశ్వరి వివాహం క్రాంతి కుమార్ గౌడ్ తో శామీర్‌పేట్ మండలం అంతాయపల్లి వద్ద ఉన్న ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో ఘనంగా ఆదివారం జరిగింది. ఈ శుభవివాహ వేడుకకు పలువురు రాజకీయ, సామాజిక రంగ ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, రామగుండం ఎమ్మెల్యే మనాలి రాజ్ ఠాకూర్ పాల్గొని వధూవరులకు ఆశీస్సులు అందించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రేష్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ఎం.వి. రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హరి వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు జీవితాంతం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ప్రముఖులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివాహ వేడుకను ఘనంగా జరిపారు.

## ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08): ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మండలంలోని నాంచేరి గ్రామంలో బీరప్ప, మల్లన్న ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేపీ జిల్లా యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ఇలాంటి ఆలయాలు నిర్మించడంతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొంది సమాజ ఐక్యతను బలపరుస్తుందని తెలిపారు. బీరప్ప, మల్లన్న ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి అశోక్, ఉపసర్పంచ్ పూర్ణచందర్‌గౌడ్, నాయకులు గోటూరి జైశంకర్‌గౌడ్, ఉమశంకర్‌గౌడ్, బీరప్ప, మల్లన్నగుడి కమిటీల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న చైర్‌పర్సన్

**–ఆడబిడ్డ పెళ్లికి రూ.25వేలు అందజేత**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి08): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఆడబిడ్డల పెళ్లిలకు రూ.25వేలు ఇస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆదివారం 16వ వార్డుకు చెందిన మాధరి వెంకటయ్య కూతురు పెళ్లి ఖర్చులకు రూ.25వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళ దినోత్సవం సందర్భంగా మా ఊరు, మా వార్డు ఆడబిడ్డ పెళ్లికి సహకారం అందించడం మరిచిపోలేనిరోజుగా భావిస్తున్నట్లు, తాను చైర్‌పర్సన్ అయిన సందర్భంగా 16వ వార్డులో మొదటి పెళ్లికి ఇచ్చిన హామీకి నెరవేర్చడం తృప్తిగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య**

**అస్మత్‌పూర్, చెన్నారెడ్డిగూడ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన**





మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 08) : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా ఆదివారం మండలంలోని అస్మత్‌పూర్, చెన్నారెడ్డిగూడ గ్రామాలలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రావుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ..సామాన్యుడి నడ్డి విరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వంట గ్యాస్ ధరను రూ. 60, కమర్షియల్ గ్యాస్ ధర రూ.115 పెంచిందని తెలిపారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సగటు మనిషి జీవించే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను అంబానీ, ఆదానీ వంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేసిందని మండిపడ్డారు. వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించి పేదలపై పడుతున్న భారం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డిగూడ సర్పంచ్ పగడాల విజయ, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు రత్నావత్ స్వామి, మండల కమిటీ సభ్యులు కాళ్ల జంగయ్య, నాయకులు మంథని రవిరాజు, బక్కతట్ల కొమురయ్య, చరణ్, వెంకటేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్ సిటీ రైతులు నష్టపరిహారం కోసం ఎదురుచూపులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 8): 22 ఏళ్లగా ఫ్యాబ్ సిటీ రైతులు నష్టపరిహారం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. రావిర్యాల అనుబంధ గ్రామమైన జన్నాయిగూడలోని పేద బడుగు బలహీన వర్గాల నుంచి 2004లో ఫ్యాబ్ సిటీ పేరుతో ప్రభుత్వం భూములను సేకరించింది ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో రైతుల అనేక ఉద్యమాల తర్వాత 2022 లో రైతులకు నష్ట పరిహారం కింద హెచ్‌ఎండిఏ లేఔట్ లో ప్లాట్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ప్లాట్లకు సంబంధించిన టోకెన్లు రెవెన్యూ , టీజీఐఐసీ అధికారుల సమక్షంలో రైతులకు టోకెన్లు అందజేశారు. రెవెన్యూ,టీజీఐఐసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టపరిహారం అందలేదని రైతుల పోరాటం తర్వాత 12/01/2026 ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించి 200 కుటుంబాలకు గాను 59 కుటుంబాలకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం జరిగింది మిగతా 140 కుటుంబాల రిజిస్ట్రేషన్లు మధ్యంతరంగా 05/02/2026 నిలిపివేయడం జరిగింది దాదాపు నెలరోజులు గడుస్తున్న అధికారుల్లో మాత్రం ఎలాంటి స్పందన లేదు రైతులు నిత్యం వారిని సంప్రదించగా పొంతనలేని సమాధానం చెబుతున్నారు . వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం కింద ఇస్తామన్న ప్లాట్లు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో శ్రీశైలం హైవే దిబ్బంధం చేస్తామన్నారు టీజీఐఐసీ జోనల్ ఆఫీస్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ఫ్యాబ్ సిటీ జేఏసీ రైతులు తెలియజేశారు.

## 2.20 లక్షల ఇరవై వేల రూపాయల ఎల్‌ఓసి చెక్ అందజేత

**- అనారోగ్యంతో బాధపడుతున్న మిద్దె రాములు కు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ ఎల్ ఓ సి అందజేతా**

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ వాణి దేవికి కృతజ్ఞతలు తెలిపిన వీరన్న పెట్ గ్రామస్థులు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:8): మండల పరిధిలోని వీరన్న పెట్ గ్రమస్తుడు మిద్దె రాములు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయన ను హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ మాట్లాడుతూ ఆ విషయం తెలుసుకున్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వెంటనే స్పందించి ఎమ్మెల్సీ సురభివాణి దేవి సహకారంతో సి ఎం అర్ ఎఫ్ ద్వారా 2.20 లక్షల 20 వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబా నికి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ తెలిపారు. ప్రస్తుత క్లిష్ట సమయంలో కూడా బాధితుని కి అండగా మన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు, సురభి వాణి దేవికి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మా రం సర్పంచ్ మోనా చారి, సర్పంచ్ వెంకట్ రాములు, మాజీ ఎం పి టి సి మానయ్య, కాసుల బాద్ ఉప సర్పంచ్ ధీమా గణేశ్, ఇంద్రా నగర్ జబ్బార్, రవీర్యాల జంగీర్, మురళి, లక్ష్మయ్య, ఎం డి. జాంగిర్, ఎం డీ. అమీర్, వెంకన్న, విశ్వం, యాదయ్య, ఈశ్వర్, వెంకటయ్య, వీరన్న, నరేశ్ గౌడ్, నారాయణ గౌడ్, లింగం, నర్సింలు, బాబయ్య, లింగం తదితరులు పాల్గొన్నా ట్టు ఆయన తెలిపారు.

## మహిళలు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**జీటీఏ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ నరసింహ**




చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి 08)మహిళలు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జీటీఏ ఉపాధ్యాయుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్ నరసింహ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను జిటిఏ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. సమాజాభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీటీఏ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి టి. సుధాకర్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. బ్రహ్మాచారి, రిటైర్డ్ జిహెచ్‌ఎం ఎం. సుగుణ, రిటైర్డ్ జిహెచ్‌ఎం ఆర్. లక్ష్మి,జిల్లా కోశాధికారి ఏ. యాదిలాల్, జిల్లా మహిళా కార్యదర్శి ఎల్. నీరజ వై. సావిత్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.వీరన్న, జిల్లా బాధ్యులు పి. నరసింహ రావు, కె. శీను నాయుడు, డి ప్రభు, కె.అంకుష్, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాలలో నేడు మహిళా సమాఖ్య బిల్డింగ్‌కు భూమిపూజ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు. సర్పంచ్ దిమా నిలయ్యా లు భూమి పూజా**

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:8): మండల పరిధిలోని రావి ర్యల లో ఆదివారం నాడు ఉదయం మహిళా సమాఖ్య బిల్డింగ్ కు భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతిగ్రామములో మహిళలకు భవనం ఉండాలన్న ఆశయం తో ప్రతి గ్రామములో మహిళా సమాఖ్య బిల్డింగ్ లు మంజూరీ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీమా నిలయ్యా,గ్రామ ఉప సర్పంచ్ జంగయ్య, పాలక వర్గం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

▶▶ వీరారెడ్డి పల్లి పంచాయతీ కార్యాలయంలో మహిళలకు సన్మానం



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మార్చి 8 :-**ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధనలను వారి పోరాటాలను, శక్తిని గుర్తించడానికి, గౌరవించడానికి మార్చి 8వ తేదీని మహిళలకు అంకితం చేశారు. సమానత్వం, హక్కులు మహిళలపై హింసను నిరసిస్తూ కార్యక్రమాలు చేపడతారు అందులో భాగంగా ఆదివారం తాండూరు మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, ఉప సర్పంచ్ యెన్నం కవిత జగదీష్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించారు గ్రామంలోని మహిళలను వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ మహిళలు సాధించిన విజయాలను అభినందించడం మరియు లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశం మహిళలు అన్ని రంగాలలో ముందుండి నడిపిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో అవుసుల సరస్వతి, ఏఎన్ఎం నాగమణి, వార్డు సభ్యులు సంతోష, ఏదుల బిచ్చమ్మ, అంగన్వాడి ఆయమ్మ, ఎల్లమ్మ లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామ పెద్దలు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ కుర్దు గ్రామంలో జల్ మహోత్సవం



**ధారూర్,మేజర్ న్యూస్ (మార్చి 8)** జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ధారూర్ మండల పరిదిలోని కొండాపూర్ కుర్ద్ గ్రామంలో జల్ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు నీటి అవసరం,నీటి సంరక్షణ ప్రాముఖ్యత,గ్రిడ్ ద్వారా వచ్చే త్రాగునీటి మూలం,ప్రభుత్వం అందిస్తున్న శుద్ధి చేసిన త్రాగునీటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డబ్లుక్యూఎం ల్యాబ్ సిబ్బంది గ్రామస్తులకు త్రాగునీటి నాణ్యత గురించి వివరించి,నీటి నమూనాలపై కొన్ని పరీక్షలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, నీటిని సంరక్షించుకోవడం, ప్రభుత్వం అందిస్తున్న శుద్ధి చేసిన త్రాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం గురించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా గ్రామాన్ని హర్ ఘర్ జల్ గ్రామంగా ప్రకటించారు. జల్ జీవన్ గ్రామంలోని అన్ని ఇళ్లకు 100% ట్యాప్ కనెక్షన్లు కల్పించబడ్డాయి.తరువాత "జల్ అర్పణ" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్లుఎస్ శాఖ ద్వారా గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను గ్రామ పంచాయతీకి అధికారికంగా అప్పగించారు.ఈ పథకం కింద గ్రామంలో 1.20 కి.మీ పైప్‌లైన్ వేయబడింది.116 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు అందించబడ్డాయి.గ్రామానికి గ్రిడ్ ద్వారా త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరుగుతోంది.చివరిగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మహిళా ఉద్యోగులు,సర్పంచ్ గ్రామ పంచాయతీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన డిపిఓ జయసుధ,ఆర్డబ్లుఎస్ ఇంట్రా ఈఈ రవి కుమార్సురేష్, కుమార్,వి.రత్న ప్రసాద్,ఎం. రాఘవేంద్ర,ల్యాబ్ సిబ్బంది గ్రామ సర్పంచ్ బి.స్వాతి దయాకర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి విజయ రాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకం:శాంతి

▶▶ బాయి దేవేందర్ నాయక్



**ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 8):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలారం గ్రామ సర్పంచ్ శాంతి బాయి దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో నిలిచి తమ ప్రతిభను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు మహిళల కృషి అమూల్యమని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ముందుకు సాగాలని సూచించారు.ఈకార్యక్రమంలో మైలారం ఉప సర్పంచ్ రవి నాయక్,వార్డు మెంబర్ శాను బాయి,మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, స్కూల్ చైర్మన్ మహిళా సోదరీ సోదరీమణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక 'కొరత..

▶▶ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక కష్టాలతో ఆగిపోయిన ఇండ్ల నిర్మాణం.....

▶▶ పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

▶▶ పలుమార్లు ఎమ్మెల్యేకు మొరపెట్టిన.. ఫలితం లేకపోయింది...






**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మార్చి 8 :-**తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పాలన నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడడంతో ఇండ్ల నిర్మాణం వేగవంతం పుంజుకోలేక పోతుంది ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినా, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఇసుక కష్టాలు తప్పడం లేదు. ఇసుక మాఫియా, అక్రమ నిల్వలు,రవాణా సమస్యల వల్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయి, లబ్ధిదారులు అదనపు ధర చెల్లించి ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఉచిత ఇసుక హామీ: ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుకఇస్తామని, అవసరమైతే 25-30 టన్నులు ఇస్తామని ప్రకటించింది క్షేత్రస్థాయి పరిస్థితి ఇసుక కొరత సృష్టించి మాఫియా అక్రమ రవాణాకు పాల్పడి అధిక రేటుకు ఇసుక విక్రయిస్తుండటంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆగిపోయింది పలుమార్లు ఎమ్మార్వోకు మొరపెట్టుకున్న జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల అనుసారంగా అనుమతులు ఇస్తామని గత రెండు నెలల నుండి చెప్తూ వస్తున్నారు చిన్న వాహనాల ద్వారా ఇసుకను తరలిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారు. రవాణా ఇబ్బందులు ఉచితంగా ఇసుక ఇచ్చినా, దాన్ని తెచ్చుకోవడానికి రవాణాదారులు ఆసక్తి చూపకపోవడం, టోకెన్ల కోసం ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరగాల్సి రావడం లబ్ధిదారులకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ చర్యలు: ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని, కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించామని, అక్రమ రవాణాను నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు, సీఎం చెబుతున్నారు. అర్హులైన నిరుపేదలకు సకాలంలో ఇసుక అందించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆకాశంలో సగం... అవకాశాల్లో సగం మహిళలదే : మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

▶▶ అన్నోజిగూడలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు -- మహిళలకు సన్మానం





**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 08) :** మహిళలు తమ ప్రతిభా సామర్థ్యాలతో అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నారని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ డ్వాక్రా భవనం ఆవరణలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, మహిళా సంఘాల నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళల సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా అగ్రగాములుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆకాశంలో సగం... అవకాశాల్లో సగం అన్న నినాదం నేటి సమాజంలో సార్థకమవుతోందని తెలిపారు. విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయాలు వంటి ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారి ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని, మహిళా సాధికారతే సమాజ పురోగతికి పునాది అని అన్నారు. మహిళల గౌరవం, భద్రత, అభివృద్ధి కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీ శేఖర్ ముదిరాజ్, నాయకులు జితేందర్ నాయక్, రత్లావత్ సంతోష్ నాయక్, పాషం లక్ష్మణ్ యాదవ్, గాంధారి నవీన్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, లోకేష్ రెడ్డి, పద్మయ్య, విఘ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వనజ, పద్మ, అరుణ, భాగ్యలక్ష్మి, నర్సమ్మ, రాణి, లక్ష్మీ, హారిక, మంజుల తదితర మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కీసరగుట్టలో వైభవంగా సామూహిక ఉచిత ఉపనయనాలు

▶▶ అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రంలో 16 మంది బ్రాహ్మణ బాలురకు ఉపనయన సంస్కారం



**కీసర, మేజర్ న్యూస్(మార్చి,08):** కీసరగుట్టలోని అన్నపూర్ణ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో ఆదివారం సామూహిక ఉచిత ఉపనయనాలను ఘనంగా నిర్వహించారు. ఏబీసీడీ సంస్థ మరియు అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 16 మంది బ్రాహ్మణ బాలురకు ఉపనయన సంస్కారం సంప్రదాయ పద్ధతిలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జంట నగరాలు మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బ్రాహ్మణ కుటుంబాలు పెద్ద సంఖ్యలో హాజరయ్యాయి. అనంతరం నిర్వహించిన మధ్యాహ్న విందులో సుమారు 350 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏబీసీడీ సంస్థ కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,.. బ్రాహ్మణ బాలురకు ఉపనయన సంస్కారం వేద సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత కలిగినదని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం సామూహిక ఉచిత ఉపనయనాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సనాతన సంప్రదాయాలను కాపాడుతూ తదుపరి తరాలకు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీసీడీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వైస్ ప్రెసిడెంట్ పి. నరసింహమూర్తి, ఆఫీస్ మేనేజర్ ఉష, సభ్యులు వినోద్, హరి ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే సత్రం సభ్యులు శ్రీరామ్ మూర్తి, గీతా, జాయింట్ సెక్రటరీ మాధవి మరియు ఇతర సభ్యుల సహకారంతో కార్యక్రమం ఆనందంగా ముగిసింది.

# రాజకీయ పలుకుబడి ఉంటే చాలు  చెరువులోనైనా బఫర్ జోన్ లోనైనా యధేచ్ఛగా నిర్మాణాలు చేపట్టొచ్చు

**గంధం గూడ కొత్తచెరువు  బఫర్ జోన్‌లో నిర్మాణం చేపడుతున్నారని తెలిసి కూడా టౌన్ ప్లానింగ్  అధికారులు పట్టించుకోకపోవడం కొస మెరుపు**



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 08 ) రాజకీయ నాయకుల అండదండలు ఉంటే చాలు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టొచ్చని చేసి చూపిస్తున్న బిల్డర్లు. హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలోని గంధం గూడ కొత్తచెరువు బఫర్ జోన్ లో నిబంధనలకు విరుద్ధంగా జి '2 అనుమతులు తీసుకొని జి ' 7 నిర్మాణం చేపడుతుంటే చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ఒక సామాన్యుడు ఇల్లు నిర్మించాలంటే ఎన్నో నిబంధనలు పెట్టే అధికారులు. బఫర్ జోన్ లో అక్రమంగా నిర్మాణం చేపడుతుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు?. రాజకీయ నాయకుల అండదండలు ఉంటే చాలు ఆ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు?. అక్రమ నిర్మాణదారులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నిబంధనలకు నీళ్లు వదులుతున్నారని మండపడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి తిమింగలాలు పెరిగిపోయారని మండిపడ్డారు. ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని ప్రక్షాళన చేపట్టాలని కోరారు.

## మహిళలు అన్ని రంగాలలో ఎదగాలి : ఘనాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్08): మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని, వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎంఐఎం నాయకులు ఘనాటే రాజు అన్నారు. మహిళల దినోత్సవం సందర్భంగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ లను ఆదివారం ఆయన ఘనంగా సత్కరించారు.

## వివాహ వేడుకలో వరల్డ్ కప్ జోష్



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 08) టీ 20 వరల్డ్ కప్ ఫైనల్ క్రికెట్ అభిమానులు ఉత్కంఠ రేగింది ఆదివారం న్యూజిలాండ్– భారత్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా వివాహ వేడుకల్లో స్క్రీన్ ద్వారా క్రికెట్ అభిమానులకు ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు ఒకవైపు వివాహ వేడుకల్లో పాల్గొంటూనే మరోవైపు వరల్డ్ కప్ ప్రత్యక్ష ప్రసారాన్ని  వీక్షించి సంతోషించారు.

## మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించిన అగ్రి మేళా



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 08) రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర ఆహ్వానం మేరకు మండలానికి చెందిన షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సి.ఈ.ఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో... మహిళా రైతులు రాజేంద్రనగర్‌లో నిర్వహిస్తున్న పీజేటీఎస్ఏయూ కోరమండల్ మెగా అగ్రి మేళాను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మహిళా రైతులు వ్యవసాయంలో కొత్త సాంకేతికతలు, ఆధునిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు మరియు వ్యవసాయ యంత్రాలపై అవగాహన పొందారు. అగ్రి మేళాలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన స్టాళ్లను పరిశీలించిన మహిళా రైతులు పంటల దిగుబడి పెంచే పద్ధతులు, సమగ్ర కీటక నియంత్రణ, సేంద్రియ వ్యవసాయం, నీటి పొదుపు సాంకేతికతలు వంటి అంశాలపై నిపుణుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళా రైతుల కోసం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు మరియు వ్యవసాయ రంగంలో మహిళల పాత్రపై కూడా అవగాహన కల్పించబడింది. ఈ సందర్శన ద్వారా మహిళా రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను తమ పొలాల్లో అమలు చేసి మెరుగైన దిగుబడులు సాధించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు మరియు పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

## మహిళలకు సమాజంలో సమానత్వం కల్పించాలి : సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 08): మహిళలందరికీ సమాజంలో సమానత్వం కల్పించాలని పహాడీ షరీఫ్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళలతో కేక్ కట్ చేయించి, మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళా పోలీస్ సిబ్బందిని ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, వారిని ప్రతి ఒక్కరూ గుర్తించి, సహకరించాలని కోరారు. స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బంది అంకిత భావానికి, సేవలకు అభినందించారు. సమాజంలో మహిళల భద్రతకు, గౌరవానికి రక్షణ కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా  జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు**

**చీరలు పంపిణీ చేసిన బండ్లగూడ జాగీర్ బిజెపి అధ్యక్షుడు :మహేష్ యాదవ్**

గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 08) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు ఆదివారం చీరలు పంపిణీ చేసిన బండ్లగూడ జాగిర్ బిజెపి అధ్యక్షుడు  మహేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉండడానికి కారణం మహిళా పారిశుధ్య కార్మికులని అన్నారు. వారు ఎండా వాన అని తేడా లేకుండా తమ ఆరోగ్యాలను పట్టించుకోకుండా మన అందరి ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికులను మనమంతా గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ యాదవ్ బిజెపి నాయకులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవం




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 08)షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో డాక్టర్ అనురాగ్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన బుగ్గారెడ్డి క్లినిక్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవుడిని మనం చూడకుండా మొక్కుతాం, కానీ మన కళ్ళ ముందు కనిపించే డాక్టర్లే మన దేవుళ్ళు అని తెలిపారు. ప్రజలు ఎటువంటి స్థితిలో ఉన్నా వారిని చేరదీసి వారికి పునర్జీవం పోసే వారే డాక్టర్లని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైతాబాద్ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, చెంద్రశేఖర్,కే.కిరణ్,జనార్దన్ రెడ్డి, కాజా మియా, సుభాష్ రెడ్డి, గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో సాంప్రదాయ టోపీలకు భలే గిరాకీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్08): నమాజ్ చదివే సమయంలోముస్లింలు సంప్రదాయబద్ధంగా టోపీల ను ధరిస్తారు. పాతబస్తీలో చేతికట్టుతో అలవోకగా అ తాజ్ టోపీలకు అరబీ దేశాలలో మంచి ఆదరణ ఉంది దుబాయ్, మస్కట్ కువైట్, సౌది అరేబియాలో ఇష్టంగా కొనుగోలు చేస్తుంటారు. రోజు వారి ధరించే టోపీలు 50 నుంచి 550,వరకు ఉంటాయని నిర్వాహకులు ఇల్యాస్ బుఖరి తెలిపారు,దీనితో పాటు ఇతర రకాల టోపీలు ఒక్కో టోపీ ధర రూ.1500 నుంచి రూ2వేల వరకు ఉంటుంది. అక్కడి ప్రజలు ఒక టోపీని నెలరోజులు మాత్రమే ధరిస్తారు. మరోవైపు పాతబస్తీలోని దుకాణాల్లో స్థానికంగా తయారయ్యే టోపీలతోపాటు, ముంబై, అక్నో, చైనా, బంగ్లాదేశ్, మలేషియా. అఫ్ఘనిస్తాన్, ఇంటోనేషియా, బాయిబా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. జిన్నా క్యాప్ రూమి టోపీ, సాబాయింగ్ టోపీలను ఇక్కడే తయారు చేస్తున్నారు. ఉన్నా టోపీని నవాబులు, పెద్ద పోకా ఉండేవారు. పెళ్లిళ్ల సమయంలో వరుడు తరిస్తారు రూమి టోపీని నిజాంల కాలం లో ఎక్కువగా వినియోగించే వారు ఇప్పుడు వినియోగం తక్కవ విదేశీ టోపీలు ఖరీ దైనవి  మర్నల్ పక్షంపై డిజైన్లు ఉంటాయి. రంజాన్ మాసంలో నగరం, రాష్ట్రం, లోని అన్ని జిల్లాలతోపాలు తమిళనాడు, కె రళ, కర్ణాటక, మహారాష్ట్రలోని వ్యాపారులు ఇప్పడే కొనుగోళ్లు చేస్తారు.

## ఆత్మీయతకు ప్రతిరూపం ఇఫ్తార్ విందులు

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్08): రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు భక్తి, ఆత్మీయతకు ప్రతిరూపంగా నిలుస్తాయని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి, రహ్మత్ కాలనీలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంకర్ పాల్గొని, ముస్లింలకు ఉపవాస దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపాస దీక్షలు చేసి అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. రంజాన్ మాసం అనేది పేద, ధనిక భావం లేకుండా అందరిని సమానంగా చూస్తుందని పేర్కొన్నారు. అల్లా కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 08)షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పావని చెన్నయ్య మాట్లాడుతూ... సమాజంలో మహిళల పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు. మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పార్వతి, విజయలక్ష్మి, ఆశ వర్కర్ రజిత, స్కూల్ చైర్మన్ నర్సమ్మ, అంగన్వాడీ టీచర్ మీనమ్మ, డి ఆర్ పి నవనీత రెడ్డి, వార్డు సభ్యులు చన్వెల్లి విజయలక్ష్మి రెడ్డి,సొన్నాయిల కలమ్మ, గోవుల శంకరమ్మ, చించేటి సువర్ణ, గ్రామపంచాయతీ సిబ్బందిని సర్పంచ్ పావని చెన్నయ్య ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలంతా కలిసి సర్పంచ్ పావని చెన్నయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు, బి సత్తయ్య, చించేటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.